

# మిథునం

శ్రీరమణ

కథలు

MITHUNAM (stories)
SRI RAMANA

© SRI RAMANA
#27, Omnagar Colony
Lungar House, Hyderabad - 500 008
Phone (040) 23514358

Cover and inside illustrations
BAPU

Print Book
First Edition 2000
Second Edition 2001
Third Edition 2003
Fourth Edition 2005
Fifth Edition 2006
Sixth Edition 2008
Seventh Edition 2011

First Digital Edition 2012

This book is digitized and brought to you by Kinige.

నా కథలను ప్రచురించిన

ఆయా పత్రికాధిపతులకు కృతజ్ఞతలు

రచయిత

నమస్కారం

తెలుగు పాఠకులు విశేషంగా ఆదరించిన శ్రీరమణ కథలను సంపుటిగా మీ ముందు వుంచుతున్నాము. ఇందులో అయిదేళ్ళలో (1993-97) వచ్చిన కథలున్నాయి. దాదాపు ఇందులో కథలన్నీ మళ్ళీ మళ్ళీ వేర్వేరు పత్రికలలో అచ్చయినవే. కొన్ని కథలు మంచి కథల సరసన కథా సంకలనాలలోచోటు చేసుకున్నాయి.అవార్డులు, అంతకు మించి పాఠకుల ప్రశంసలు పుష్కలంగా అందుకున్నాయి. చదివినవారు పదిమందితో చదివించి ఆదరించారు.

మిథునం కథ చదవగానే - శ్రీ బాపు గారు కథని తన దస్తూరిలో రాసిచ్చి అభినందించారు.

ఆ తరువాత తానా పత్రిక సంపాదకులు, సాహిత్యాభిమాని డాక్టర్ జంపాల చౌదరి గారు (అమెరికా) ఇంటర్‌నెట్‌లో యీ కథని సమగ్రంగా సమీక్షించి, కోరిన వారందరికీ బాపు గారి దస్తూరితో జిరాక్స్ కాపీలు పంపే శ్రమని ఒక బాధ్యతగా తీసుకున్నారు. దీనివల్ల విదేశాలలో వున్న కథాభిమానులకు ఆ కథ చేరింది.

'రచన ఇంటింటి పత్రిక' బాపు గారి ఇలస్ట్రేషన్‌ని ముఖచిత్రంగా వేసి, బాపురాతలో యధాతధంగా ఒకటికి రెండుసార్లు ప్రచురించి మిథునాన్ని గౌరవించింది.

ప్రముఖ సాహితీవేత్త చలనచిత్ర దర్శకులు శ్రీ యం.టి. వాసుదేవన్ నాయర్ దృష్టిని 'మిథునం' ఆకర్షించింది. ఈ కథ ఆధారంగా మలయాళంలో "ఒక ఉరి పుంజరి" (A Slender Smile) పేరుతో చలనచిత్రం రూపొందించారు.

ఈ కథలను పుస్తకంగా బాపు చిత్రాలంకరణతో అందించడం మాకెంతో ఆనందంగా వుంది.

కథలను అభిమానించి ఆదరించిన వారందరికీ రచయిత పక్షాన, మా తరపున కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాము.

నవోదయపబ్లిషర్స్

# ఇదీ వరస

అరటిపువ్వు సాములారు ........................................................................................6
తేనెలో చీమ ........................................................................................13
వరహాలబావి ........................................................................................30
ధనలక్ష్మి........................................................................................49
షోడానాయుడు ........................................................................................67
బంగారు మురుగు ........................................................................................84
పెళ్ళి ........................................................................................105
మిథునం ........................................................................................119

# అరటిపువ్వు సాములారు

ఊళ్లోకి సాములారు వచ్చారు. పల్లకిలో వచ్చారు. శిష్యగణం, దేవతార్చన, వంట సామానూ వేరే వాహనాల్లో దిగాయి. సాములారు ఒక పెద్దింట్లో దిగారు. "వాక్సుద్ధి ఉందట, చాలా నిరాడంబరంగారంట" అని చెప్పుకుంటుంటే- "మరి ఆర్భాటంగా పల్లకీలో దిగాడేం" అన్నాడొక హేతువాది.

"అది శ్రమదానోద్యమానికి తనవంతు కర్తవ్యంగా స్వామి పల్లకీ ఎక్కారు. అంతా పల్లకీలు మోసేవారైతే, ఇహ ఎక్కేవారెవరుంటారు?" అంతరార్థాన్ని వివరించాడొక నమ్మినబంటు.

టెంకాయలు, వంకాయలు, పీతాంబరాలు ఊరి జనం ఇవ్వబోతే, ఆయన మౌనంగా తిరస్కరించారు. స్వామి అరటిపూలు తప్ప మరేమీ స్వీకరించరని వదంతి వ్యాపించింది. మరుక్షణం అరటిపూలు పావురాళ్ళలా వచ్చి స్వామి ముందు వాలాయి. సాములారు కొలువు తీరారు. భక్తులంతా ఆపన్నులై, ఆసక్తులై కూర్చున్నారు. గుంపులోంచి ఒక భక్తుణ్ణి సైగతో పిలిచి పాదాల దగ్గర చోటిచ్చారు. అంతా నిశ్శబ్దం - గాంభీర్యం నిండి వుంది.

సాములారు గుట్టలోంచి ఒక అరటిపువ్వు తీసి భక్తుడికి ఇచ్చారు. భక్తుడు బాంబు అంతుకున్నంత భయంగా వణుకుతున్న చేతులతో అందుకున్నాడు.

"దీన్ని ఒలవరా, వత్సా!" అన్నారు మందహాసంతో.

భక్తుడు గజగజ వణుకుతూ అరటిపువ్వు డొప్ప ఒలిచారు. ఆపమన్నట్లు సైగచేసి, భక్తజనాన్ని తాపీగా ఒకసారి వీక్షించి, "చూశారా, ఇవన్నీ కర్మ శేషాన్ని పూర్తిచేయక అడుగున పడి వున్న పూతలు. ఈ పైన కప్పుకున్న రేకు ఉన్నదే, అదే మాయ! ముందు దాన్ని తొలగించుకోవాలి. తదుపరి అత్తంగా పెనవేసుకున్న పూతని విడగొట్టాలి.అవే భవబంధాలు! చూశారా, ప్రతి పూతలో దొంగ, బూచాడు అనే రెండు చేదు

విషయాలుంటాయి. అవే రాగద్వేషాలు, వాటిని విధిగా త్యజించవలె!" భక్తుడితో వ్యాఖ్యానుసారంగా తంతు నడిపిస్తున్నారు. భక్తులు ఉత్కంఠతో గమనిస్తున్నారు.

"వత్సలారా! ఈ లౌకిక జగత్తులో ఉండే జీవి అరిషడ్వర్గాలకూ లోబడి కసరెక్కుతుంది. అందువల్ల దానిని మజ్జిగ అనే పరిజ్ఞానంతో శుద్ధి చేయాలి."

సోదాహరణ వివరణకి భక్తులు మైమరిచిపోతున్నారు. వైరాగ్యం వారిని ఆవరించి ఓహోకారాలు చేస్తున్నారు. తన్మయత్వంతో దణ్ణాలు పెడుతున్నారు.

అరటిపువ్వు ఒలవగా, ఒలవగా చిక్కిచిన్నదై బుడిపెలా తేలింది.

"హరోం హరహర! ఇదిగో శివలింగం ఆవిర్భవించింది! హరహర మహాదేవ!" _ స్వామి భక్తి ఆవేశంలో అంటూంటే భక్తులంతా వంత పలికారు.

ఆ శివలింగాన్ని పెద్ద పళ్ళెంలో పెట్టించి, ఒలిచిన అరటిపూవుతో పూజ చేయించారు. మజ్జిగతో అభిషేకం చేయించారు. పసుపుతో అర్చన చేయించారు.

"ఇప్పుడు చెప్పేది సావధానచిత్తులై వినండి!"

"ముందుగా నానబెట్టిన శెనగపప్పు, అనగా అది పూర్వజన్మ సుకృతంతో పాటు చిటికెడు అనుభవక్షారాన్ని పట్టినంత మమ - కారాన్ని వేసి మొత్తాన్ని మథించి ముద్ద చేయండి. అగ్నిదేవుని ఆవాహన చేసి మనసనే బాణలిలో మానవత్వమనే నూనె పోయండి, ఆముద్దని చిట్టిగారెలుగా రెండు చేతులా తట్టండి, తట్టేవేళ హరినామ సంకీర్తన చేస్తూ తాళయుక్తంగా తట్టండి! భక్తులారా! తట్టిన కొద్దీ తరిస్తారు. పరిపక్వమయ్యాక అంటే బాగా వేగాక ప్రసాదంగా స్వీకరించి, ఆహారమయకోశం నింపండి!"

అరటిపువ్వు వడలు తిని అంతా 'ఓం' అని తృప్తిగా తేన్చారు.

పూజా సభ పరిసమాప్తి అయింది. భక్తులు సాములారి జ్ఞానానికి ముగ్ధులై రొట్టలు వేసుకుంటూ బయలుదేరారు.

గుమ్మం దాటాక 'మద్యపైస్కు'డన్నాడు - "భక్తి ముక్తీ ఏమోగానీ, సాములారి పుణ్యమా అని నాలో జ్ఞానదీపం వెలిగింది. అరటిపూవు రెక్కల్లో ఓ క్వార్టరు చుట్టుకుని పబ్లిగ్గా అబిడ్స్ లోంచి వెళ్ళినా అడిగేవాడుండడు - సేఫ్టీ అండ్ డిగ్నిటీ!"

***

పల్లకీ స్వపరివారంగా ఇంకో ఊళ్ళో ఆగింది. ఊరు ఊరంతా అరటిపూలు వాల్లాడిపోయాయి. సభ తీరిన స్వామి ఓ అరటిపువ్వు చేతిలో పట్టుకుని, "ఏమిటిది?" అని అడిగారు.

"అరటిపువ్వు, స్వామీ!" అన్నారు సభికులు ముక్తకంఠంతో.

స్వామి కొంటెగా నవ్వి, "కాదు, మీ అజ్ఞానం! ఇది విష్ణుమూర్తి శంఖం. సాక్షాత్తూ పాంచజన్యం! దీని రూపురేఖలు చూస్తుంటే మీకు శంఖం స్ఫురించడం లేదా?" అని గద్దించారు.

'ఔ' నన్నట్లు తలలూపి లెంపలేసుకున్నారు.

"అసలు నీలవర్ణానికి మారింది. అమ్మవారి సాంగత్యంలో కుంకుమలు అద్దుకుని రవ్వంత ఎరుపు కలిసింది!"

"భక్తులు పరవశించిపోయారు. అరటిపువ్వులో వైకుంఠం చూశారు. అక్కడి అరటిపూలన్నీ శంఖాలై ఓంకార ఘోష చేస్తున్నట్లుంది.

స్వయంగా ఒలిచారు.

"ఏమిటివి?"

"పూతలు."

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1068**

* * *